క్లుప్తంగా

నేడు పైడితల్లి అమ్మవారి నిజరూప దర్శనం



వీరఘట్టం: వీరఘట్టం గ్రామదేవత పైడితల్లి అమ్మవారి నిజరూపదర్శనం శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ గురువారం తెలిపారు. వైశాఖ శుద్ధ తదియ నాడు పైడితల్లి అమ్మవారు వీరఘట్టంలో వెలసినట్లు చెప్పారు. ఈనెల 10న వైశాఖ శుద్ధ తదియ రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల దర్శనాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సాధారణ దర్శనం ఉంటుందన్నారు. భక్తులు అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నేడు గోపాలపురంలో కళావతి ప్రచారం

పాలకొండ రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం 9గంటలకు మండలంలోని గోపాలపురంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ మండల కన్వీనర్ కె.సూర్యప్రకాష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కొండాపురం, ఓని, డెప్పిగూడ, స్కాట్‌దొరవలస తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భామినిలో భారీ వర్షం



గురండిలో కురుస్తున్న వర్షం

భామిని: మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు చెట్లకొమ్మలు విరిగి పడ్డాయి. వేసవి ఎండలతో ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలకు ఈ వర్షంతో ఉపశమనం లభించింది. వీధుల్లో వర్షపునీరు చేరింది. వేసవి దుక్కిలకు ఈ వర్షం అనుకూలంగా ఉంటుందని రైతులు అంటున్నారు.

నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

పాలకొండ రూరల్: సార్వత్రిక ఎన్నికల నిబంధనలు క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని మండల ఎన్నికల నోడల్ అధికారి ఎస్.రామకృష్ణ అన్నారు. మండలంలోని అన్నవరం, గోపాలపురం, తుమరాడ తదితర గ్రామాల్లో గురువారం సిబ్బందితో కలిసి పర్యటించారు. అనంతరం తన కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని టెంట్లు, కనీసం 50 కుర్చీలు, ప్రథమ చికిత్సా శిబిరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం వచ్చే సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు అందించాలన్నారు. దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు గల వృద్ధుల కోసం వీల్‌చైర్స్ అందుబాట్లో ఉండేలా చూడాలన్నారు. ఆయన వెంట ఈఓపీఆర్డీ కె.సూర్యనారాయణ తదితరులున్నారు.

కళావతమ్మను విమర్శించే స్థాయి ఆదికి లేదు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీసీపీ నాయకులు

పాలకొండ రూరల్: కేవలం ప్యాకేజీ కోసం ప్రచారం చేసేందుకు వివిధ ప్రాంతాల్లో తిరిగే హైపర్ ఆదికి సీఎం జగనన్నను, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విశ్వాసరాయి కళావతిని విమర్శించే స్థాయి లేదని ఆ పార్టీ పాలకొండ పట్టణ అధ్యక్షుడు, నగర పాలకవర్గ సభ్యుడు వెలమల మన్మథరావు అన్నారు. జనసేన అభ్యర్థి జయకృష్ణ కోసం పాలకొండ పట్టణంలో గురువారం ప్రచారం చేసిన నటుడు హైపు లేని ఆది తీరును సహచర పాలకవర్గ సభ్యులు, కళావతమ్మ సోదరి అరుణ్‌జ్యోతితో కలిసి ఎండగట్టారు. ఎక్కడ నుంచో వచ్చి ఇక్కడ అభివృద్ధి జరగలేదని ఎలా అంటావని ప్రశ్నించారు. వాహనంపై ఎక్కి మాట్లాడితే ఏం తెలుస్తుందని, పట్టణంలో తిగిరిగే వైఎస్సాసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందని ఆదికి చురకలంటించారు. మీ నాయకుడు కళ్యాణ్ గతంలో టీడీపీ, బీజేపీలను బహిరంగా విమర్శించి, దుర్భాషలాడి, వారి హయాంలో అవినీతి ఆకాశాన్ని అంటిందని ఊదరగొట్టారు. ఆ సమయంలో అందుకే వారిని వీడి వచ్చానన్నారు. ఇప్పుడు స్వార్థ రాజకీయ ప్రాయోజనాలకు లోబడి వారితో జతకట్టారో ప్రజలకు చెప్పి అప్పుడు ఓట్లు అడగాలని కూటమి శ్రేణులకు సలహా ఇచ్చారు.

సీఎం జగన్‌తోనే ప్రజలకు మరింత మేలు



చోళ్లపథంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి పుష్పశ్రీవాణికి ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

కొమరాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు మరింత మేలు అని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలని వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కోరారు. మండలంలోని పూడేస్, మసిమండ, చోళ్లపదం, కొమరాడ, మార్కొండపుట్టి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమెకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆమె ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని అన్నారు. గ్రామస్తుల వద్దకే ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను తీసుకువచ్చారన్నారు. అర్హతే ప్రామాణికంగా, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందజేయడంతో పాటు లంచాలకు తావులేకుండా డీబీటీ ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకే పథకాల నగదు జమ చేశారన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి సమప్రాధాన్యమిస్తూ ఆయన తన ఐదేళ్ల పాలన కొనసాగించారన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చి, జగనన్న తన చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు. ప్రజలంటే లెక్కలేని చంద్రబాబు మళ్లీ మోసపూరిత హామీలతో ఓట్లు అడిగేందుకు సిద్ధమయ్యారని, ఆయనను నమ్మి ఓట్లు వేస్తే 2014లో ఏమైందో ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. తనను ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపిస్తే కొమరాడను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తనను, జగనన్నను నమ్మి ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి, వైస్ ఎంపీపీలు నంగిరెడ్డి శరత్‌బాబు, కేంద్రిక అన్నపూర్ణ, పార్టీ మండల కన్వీనర్ డి.జనార్ధనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మరడాన సూరపునాయుడు పాల్గొన్నారు.

ప్రచారంలో ఫ్యాన్ జోరు



పాలకొండ రూరల్: అంపిలిలో ఇంటింట ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ప్రచారంలో స్పీడ్ పెంచారు. పాలకొండ, కురుపాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఏవిధంగా మోసం చేశారో గుర్తుచేశారు. కూటమి హామీలు బూటకమి, వాటిని నమ్మి మోసపోవద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్



గుమ్మలక్ష్మీపురం: టంకులో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు



వీరఘట్టం: నడుకూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లీలాప్రసాదరావు



పాలకొండ రూరల్: చింతాడలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ కళావతి, పార్టీ శ్రేణులు



భామిని: లివిరిలో జగనన్న వెంటే మేమంతా అంటూ నినాదాలు చేస్తున్న కార్యకర్తలు



వీరఘట్టం: సింధునగరంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ ఉషారాణి, తదితరులు

పోలింగ్ కేంద్రం పరిశీలన



శిఖబడి పోలింగ్ కేంద్రం పరిశీలనానంతరం సూచనలిస్తున్న డీఎస్పీ కృష్ణారావు

జియ్యమ్మవలస: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు మండలంలోని శిఖబడి, పెదబుడ్డిడి పోలింగ్ కేంద్రాలను పాలకొండ డీఎస్పీ జి.వి.కృష్ణారావు గురువారం పరిశీలించారు. ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండడంతో మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి వసతులను గమనిస్తున్నామని డీఎస్పీ తెలిపారు. ఓటర్లంతా నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల రోజు, ఎన్నికల ముందురోజు గ్రామాల్లో ఎవరూ గుంపులుగా గుంపులుగా తిరగవద్దని, అలాగే సమూహాలుగా ఏర్పడి మాట్లాడుకోవద్దని తెలిపారు. ప్రతిఒక్కరూ ఎన్నికలు నిబంధనలు పాటించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎక్కడా తగాదాలు జరగకుండా చూడాలని ఎస్‌ఐ అనీష్‌కు సూచించారు.

ఆకట్టుకోని ఆది ప్రచారం

వీరఘట్టం: స్థానిక అంశాలపై కనీస అవగాహన లేకుండా జనసేన పార్టీ అభ్యర్థికి మద్దతుగా జబర్దస్త్ ఆర్టిస్టు హైపర్ ఆది గురువారం వీరఘట్టంలో ప్రచారం చేసి నవ్వుల పాలయ్యారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతిపై 2014లో 1658 ఓట్లు, 2019లో 18,353 ఓట్ల తేడాతో నిమ్మక జయకృష్ణ టీడీపీ నుంచి పోటీచేసి ఓడిపోయారు. అయితే ఈ విషయాలు సరిగ్గా తెలుసుకోకుండానే హైపర్ ఆది తన ప్రసంగంలో 2014లో 1400 ఓట్ల తేడాతో, 2019లో 5వేల ఓట్ల తేడాతో ఓడిపోయినట్లు చెప్పడం గమనార్హం. ఎంతసేపూ జబర్దస్త్ ప్రోగ్రాం మాదిరిగా నవ్వులు కురిపించేందుకే ప్రయత్నం చేశారు తప్ప జనసేన అభ్యర్థిని గెలిపించాలని ప్రస్తావించకపోవడం చర్చనీయమైంది. 21 స్థానాల్లో పోటీ చేస్తున్న జనసేన రాష్ట్రంలో బలమైన రాజకీయ పార్టీగా భవిష్యత్‌లో అవతరిస్తుందని అనడంతో అక్కడున్న వారంతా నవ్వుకున్నారు. వీరఘట్టం రహదారి నిర్మాణం పూర్తయినప్పటికీ ఈ విషయం తెలియక వీరఘట్టం రోడ్లు చూస్తే ఇక్కడ అభివృద్ధి జరగడం లేదనడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇటువంటి పేటీఎం ఆర్టిస్టులు ఎంతమంది వచ్చినా పాలకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతిని ఢీకొట్టడం అసాధ్యమని, మే 13న జరిగే ఎన్నికల్లో పాలకొండలో ఫ్యాన్ ప్రభంజనం తథ్యమని స్థానికులు చర్చించుకుంటున్నారు.

నెరవేరిన కల

- పూర్తయిన వీరఘట్టం ప్రధాన రహదారి నిర్మాణం
- రూ.5.50 కోట్లతో పనులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు



వీరఘట్టంలో నిర్మించిన బీటీరోడ్డు

వీరఘట్టం: నిన్నటి వరకు వీరఘట్టం ప్రధాన రహదారి పనులపై ప్రతిపక్షాలు ఇష్టానుసారం మాట్లాడారు. తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ విమర్శలకు సమాధానంగా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రోడ్డు పనులు పూర్తి చేసి విమర్శకుల నోరుమూయించింది. గత టీడీపీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి వీరఘట్టం పట్టణం అభివృద్ధిని అడ్డుకుంది. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పట్టణంలో అభివృద్ధి పరుగులు తీసింది. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడంతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడ్డాయి. వీరఘట్టం రహదారి అభివృద్ధికి రూ.5.50 కోట్లు మంజూరు చేసింది. రోడ్డు పనులు పూర్తయితే ప్రభుత్వానికి మరింత మంచిపేరు వస్తుందని కొందరు ప్రతిపక్ష నాయకులు పనులు జరగకుండా అడ్డకునే ప్రయత్నాలు చేశారు. ఇంజినీరింగ్ అధికారులు వాటిని అధిగమించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రహదారిని సుందరంగా తీర్చిదిద్దారు.

మా కల నెరవేరింది



చాలా ఏళ్లుగా వీరఘట్టం రోడ్డు విస్తరణ కోసం ఎదురు చూశాం. కానీ రోడ్డు విస్తరణ పనులు జరగలేదు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక వీరఘట్టంకు మంచిరోజులు వచ్చాయి. రోడ్డు విస్తరణకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తికావడంతో చాలా సంతోషంగా ఉంది. ఎట్టకేలకు మా కల నెరవేరింది.
– భోగి మణి, మెడికల్‌షాపు యజమాని, వీరఘట్టం

ఇంత తొందరగా పనులు పూర్తవుతాయని అనుకోలేదు



వీరఘట్టం ప్రధాన రహదారి విస్తరణ పనులు ఇంత తొందరగా పూర్తవుతాయని మేము అనుకోలేదు. పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించిన స్థానిక ఎమ్మెల్యే కళావతికి, ఎమ్మెల్సీ విక్రాంత్‌కు మా వ్యాపారుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాను.
– పూణ్ణ జనార్దన శ్రీనివాస్, బంగారం వ్యాపారి, వీరఘట్టం

కళావతికి జన హారతి



కళావతికి హారతులు పడుతున్న మహిళలు

- పట్టణంలో విస్తృత ప్రచారం
- అడుగడుగున హారతులు పట్టిన ప్రజలు



ప్రచారంలో పాల్గొన్న వందలాది మంది కార్యకర్తలు

పాలకొండ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఆమె విస్తృతంగా ప్రచారం చేపట్టారు. పట్టణ పరిధిలోని 5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ లబ్ధిని, అభివృద్ధిని మరోసారి గుర్తుచేశారు. బూటకపు హామీలతో కూటమి నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. పెయిడ్ ఆర్టిస్టలతో ప్రచారం చేసుకుని మేకపోతు గాంభీర్యం చూపిస్తున్నారని విమర్శించారు. విశ్వసనీయత లేని పార్టీలను నమ్మకుండా ప్రజల కోసం పనిచేస్తున్న జగనన్నకు అండగా ఉండాలని ఓటర్లను కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి కుటమి నాయకుల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతీ గడపలో మహిళలు ఆమెకు హారతులు పట్టి స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలతో తమ ఇంట్లో సంతోషాలు నింపిన జగనన్నకు అండగా ఉంటామని, మళ్లీ కళావతమ్మను గెలిపించుకుంటామని మాట ఇచ్చారు. వందలాదిగా తరలివచ్చిన జన సందోహం మధ్య ఆమె ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిల్ వెలమల మన్మథరావు, కడగల రమణ, దుప్పాడ పాపినాయుడు, పల్లా ప్రతాప్, ఆకుల కుమార్, యందవ మరియదాస్, పల్లా భాను, ఎద్దు లిల్లీపుష్పనాథం, కొంచాడ అరుణ్‌కుమార్, కె.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త క్యాంపెయినింగ్ చేయాలి



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు

పాలకొండ రూరల్: విశ్వాసనీయతకే పాలకొండ నియోజకవర్గ ప్రజలు ముచ్చటగా మూడోసారి పట్టం కట్టేందుకు కృతనిశ్చయంతో ఉన్నారని వైస్ ఎంపీపీ వాకముడి అనీల్‌కుమార్ అన్నారు. పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ పదవుల్లో కొనసాగుతున్న పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరిన క్రమంలో విజయమే లక్ష్యంగా క్యాడర్ ముందుకు సాగాలన్నారు. క్షేత్రస్థాయి నుంచి క్యాడర్‌ను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటురు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఆశీర్వదించేలా చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రచార సమయం తక్కువగా ఉన్నందున ప్రతీ కార్యకర్త తమ గ్రామంలో స్టార్ క్యాంపెయినింగ్ చేయాలన్నారు. మన ప్రభుత్వంలో జరిగిన లబ్ధిని మరోసారి గుర్తుచేయాలని, సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాల తీరును ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. సమావేశంలో నాయకులు దుప్పాడ కళావతి, రణస్థలం రాంబాబు, మజ్జి నవీన్‌కుమార్, టి.చిన్నారావు, పాణి సాయిరాం, శేఖర్, ఎస్.గురునాయుడు, వి.కొండలరావు, తాడేల జ్ఞానానందం, శివ్వాల శ్రీనివాసరావు, కోట బాబురావు, తదితరులున్నారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా జగనే సీఎం

- వైఎస్సార్ సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు



పిట్టలమెట్టలో మాట్లాడుతున్న పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు

గరుగుబిల్లి: ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని వైఎస్సార్ సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు జోష్యం చెప్పారు. మండలంలోని సంతోషపురం పంచాయతీ పరిధిలోని పిట్టలమెట్ట, ఖడ్గవలస, సంతోషపురంతో పాటు తోటపల్లి, గిజబ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతానికి పైగా హామీలు నెరవేర్చి, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్నివర్గాల్లోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి, ఆదుకున్న గొప్ప నాయకుడు మన జగనన్న అని తెలిపారు. 2014లో చంద్రబాబు 600కు పైగా హామీలు ఇచ్చి, వాటిలో 1 శాతం కూడా నెరవేర్చలేదని, ఇప్పుడు ఎన్నికల వేళ మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. టీడీపీ కూటమి నేతల మాయమాటలు నమ్మవద్దన్నారు. మనందరికీ మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే రానున్న ఎన్నికల్లోనూ పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా పాముల పుష్పశ్రీవాణిని, ఎంపీగా తనూజారాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉరిటి రామారావు, జెడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, సర్పంచ్‌లు ఆవాల సింహాచలం, మండల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేస్తే గిట్టుబాటు వేతనం



ఉపాధి పనులను పరిశీలిస్తున్న సూర్యనారాయణ

గరుగుబిల్లి: నిర్దేశిత కొలతల ప్రకారం ఉపాధి హామీ పథకం పనులు చేస్తే గిట్టుబాటు అయ్యే వేతనం వస్తుందని పార్వతీపురం మన్యం జిల్లా న్యాయనిర్దేశ అధికారి(అంబుడ్స్‌మన్) కె.సూర్యనారాయణ తెలిపారు. మండలంలోని గిజబ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన గురువారం పరిశీలించారు. తొలుత వేతనదారుల మస్తర్లు చూసిన ఆయన పనిలోకి వచ్చిన వారికే మస్తరు వేయాలని, తప్పుడు మస్తర్లు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో వడదెబ్బ బారినపడకుండా పని ప్రదేశంలో టెంట్లు, చలువపందిళ్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్ ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.పకీరునాయుడు, ఎం.గౌరీశంకరరావు పాల్గొన్నారు.